సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

78932 44734

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలో యువకుల చేరిక



పార్టీలో చేరిన యువకులతో ఆడారి ఆనంద్‌కుమార్

గోపాలపట్నం: జీవీఎంసీ 61వ వార్డుకు చెందిన పలువురు యువకులు శుక్రవారం వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయ కర్త ఆడారి ఆనంద్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్ ఆధ్వర్యంలో చేరిన 50 మంది యువకులకు ఆనంద్‌కుమార్ వైఎస్సార్ సీపీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు.

గోపాలపట్నం పీఎస్‌లో డీసీపీ తనిఖీలు



సీఐ సురేష్, సిబ్బందికి సూచనలిస్తున్న జోన్-2 డీసీపీ సత్తిబాబు

గోపాలపట్నం: గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌ను జోన్-2 డీసీపీ ఎం. సత్తిబాబు శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లో సిబ్బంది పరితీరు, పెండింగ్ కేసుల వివరాలపై ఆరా తీశారు. వారెంట్లు, స్టేషన్ రికార్డులను పరిశీలించారు. సీఐ సురేష్‌బాబుకు పలు సూచనలు చేశారు. ఆయనతో పాటు ఎస్‌ఐలు అప్పలనాయుడు, రామకృష్ణ కేసుల వివరాలను డీసీపీకి వివరించారు. ఈ సందర్భంగా ఆయన నిజాయితీ, నిబద్ధతతో పని చేయాలని, సమస్యలు తెలిపేందుకు స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాద పూర్వకంగా మెలగాలని సూచించారు.

ఘనంగా రథసప్తమి పూజలు



సూర్యనారాయణస్వామికి నమస్కరిస్తున్న భక్తులు

మల్కాపురం: రథసప్తమి సందర్భంగా పారిశ్రామిక ప్రాంతంలో శుక్రవారం రథసప్తమి పూజలు ఘనంగా నిర్వహించారు. సూర్యోదయం సమయంలో తమ తమ ఇళ్ల ముందు ఆవు పిడకలతో కర్రల పొయ్యి వెలిగించి ఇత్తడి పాత్రలో పాలు పొంగించారు. జైసూర్యనారాయణ అంటూ పలువురు కీర్తనలు ఆలపించారు. మల్కాపురం,శ్రీహరిపురం,ప్రకాష్‌నగర్,కొత్తనక్కవానిపాలెం తదితర ప్రాంతాల్లో సూర్యనారాయణ స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

బ్యూటీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న కోరమాండల్ డీజీఎం శ్రీనివాసరావు

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు గుల్లలపాలెంలో స్థానిక మహిళలకు కోరమాండల్ సంస్థ సౌజన్యంతో లేక్మీ ఫౌండేషన్ సహకారంతో బ్యూటీషియన్ కోర్సులో నిర్వహించనున్న ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం కోరమాండల్ సంస్థ డీజీఎం రెడ్డిపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న మహిళలు ఇంటికి పరిమితం కాకూడదని భావించి సామాజిక సేవలో భాగంగా సుమారు 30 మంది మహిళలకు ఉచితంగా బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ ఇవ్వడం జరుగుతందన్నారు. ఈ అవకాశాన్ని స్థానిక మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో సంస్థ ఉన్నతాధికారులు,గుల్లలపాలెం గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రుచి.. శుచి



52వ వార్డు కరాస జీవీఎంసీ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం తింటున్న విద్యార్థులు

- బడిలో విద్యార్థులకు పసందైన విందు
- పిల్లల ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ
- రోజుకో వంటకంతో జగనన్న గోరుముద్ద
- గోపాలపట్నం మండలంలోని 38 స్కూళ్లలో అమలు



ఉడికించిన కోడిగుడ్లు, పసందైన పులిహోర

విశాఖ విద్య: విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు వారి ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారు. నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన ప్రభుత్వం జగనన్న గోరుముద్ద ప్రవేశ పెట్టి విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తోంది. దీంతో విద్యార్థులు ఉత్సాహంగా ఉంటూ చదువుపై శ్రద్ధ పెడుతున్నారు.

ఇదీ మార్పు : గోపాలపట్నం మండల పరిధిలోని మున్సిపల్, మండల పరిషత్, జెడ్పీ యాజమాన్యాల పరిధిలోని 38 పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెడుతున్నారు. జీవీఎంసీ 52వ వార్డు కరాస మున్సిపల్ పాఠశాలలో 1 నుంచి 5వ తరగతుల్లో 94 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులంతా భోజనం తినేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారం అందించడంతో పాటు పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచేలా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకుంటున్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయాలను నియమించడంతో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపడుతున్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు టీడీపీ హయాంలో నెలకు రూ. 1000 మాత్రమే ఇచ్చేవారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వీరి గౌరవ వేతనం రూ. 3 వేలుకు పెంచడంతో ఉత్సాహంగా పనిచేస్తున్నారు.



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న సిబ్బంది

మెనూ ఇలా

సోమవారం : హాట్ పొంగల్, ఉడికించిన గుడ్డు/ కూరగాయల పలావ్, ఎగ్‌కర్రీ, వేరుశనగ చిక్కీ
మంగళవారం: దొండకాయ చట్నీతో చింతపండు పులిహోర, ఉడికించిన గుడ్డు
బుధవారం: కూరగయాల అన్నం, బంగాళ దుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, వేరుశనగ చిక్కీ
గురువారం: సాంబార్ బాత్ , ఉడికించిన గుడ్డు
శుక్రవారం : అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు, వేరుశనగ చిక్కీ
శనివారం: ఆకుకూర అన్నం, పప్పు చారు, తీపి పొంగలి

గోరుముద్ద బాగుంది



గోరుముద్ద ఎంతో రుచిగా ఉంది. ప్రతీ రోజూ మా బడిలో వేడి వేడి భోజనం పెడుతున్నారు. చాలా ఇష్టంగా తింటున్నాం. చిక్కీ కూడా ఇస్తున్నారు. మా ఫ్రెండ్స్ అందరం కలసి బడిలోనే భోజనం చేసేందుకు ఇష్టపడతాం.

– శరగడం పుష్కరి, 3వ తరగతి, కరాస స్కూల్

విద్యార్థులంతా భోజనం చేస్తారు



విద్యార్థులు ఆరోగ్యంగానే ఉంటేనే చదువుపై దృష్టి సారించగలరు. అందుకనే ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పథకం అమలు చేస్తోంది. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పటిష్టంగా అమలయ్యేలా బాధ్యత తీసుకుంటున్నాం. విద్యార్థులంతా భోజనం తింటున్నారు.

– పి.ఎ.వి. భారతీ దేవి, హెచ్‌ఎం, మున్సిపల్ స్కూల్, కరాస

కడుపునిండా తింటాం



మా బడిలో భోజనం చాలా బాగుంటుంది. చిక్కీ చాలా రుచిగా ఉంది. కోడిగుడ్డు ఎంతో ఇష్టంగా తింటాం. ప్రతీ రోజూ బడిలోనే మధ్యాహ్న భోజనం చేస్తాను. మా టీచర్లు మమ్మల్ని ఎంతో జాగ్రత్తగా చూసుకుంటారు. చదువులు కూడా బాగా చెబుతారు.

– కొడమంచిలి హేమంత్ కుమార్, 5వ తరగతి, కరాస స్కూల్

మా పిల్లలు ఇక్కడే చదివారు



పదిహేనేళ్లుగా కరాస బడిలోనే వంట కార్మికురాలిగా పనిచేస్తున్నాను. మా పిల్లలు కూడా ఇదే స్కూల్లో చదివారు. మధాహ్న భోజనం అప్పటికీ, ఇప్పటికీ ఎంతో తేడా ఉంది. చిక్కీ, రాగిజావ, రోజుకో రకమైన వంటకం పెడుతున్నందున పిల్లలు ఎంతో ఇష్టంగా తింటున్నారు.

– కె.లక్ష్మి, వంట నిర్వాహకురాలు

టిడ్కో గృహాల నిర్మాణంపై సమీక్ష



టిడ్కో ఇళ్ల పనులపై అధికారులతో మాట్లాడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్

గోపాలపట్నం: రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలోని పద్మనాభనగర్, ములగాడ, అచ్చంనాయుడుతోవ ప్రాంతాలల్లో చేపడుతున్న టిడ్కో ఇళ్ల నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఇళ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాలు కల్పన ఎంతవరకు వచ్చాయో ఆరా తీశారు. విద్యుత్ సౌకర్యం, రహదారులు, కాలువల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కొద్ది రోజుల్లోనే లబ్ధిదారులకు ఇళ్లు అందజేయాల్సి ఉవదని చెప్పారు. సమావేశంలో జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, జీవీఎంసీ అధికారులు, టిడ్కో నిర్మాణ సంస్థ ప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆనంద్‌కుమార్‌కు కాపు నేతల కృతజ్ఞతలు



వైఎస్సార్ సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్‌ను సత్కరిస్తున్న కాపు సంఘ నేతలు

గోపాలపట్నం: జీవీఎంసీ 92వ వార్డు పద్మనాభనగర్‌లో కాపు కల్యాణ మండపం నిర్మాణానికి కృషి చేసిన వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌ను శుక్రవారం కాపు సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో ఆయనను క్యాంప్ కార్యాలయంలో కలిసి జీవీఎంసీ నిధులు సుమారు రూ. 2 కోట్లతో రెండు అంతస్తుల్లో కాపు కల్యాణ మండపం పనులు చేయిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో నిధులు మంజూరు చేయక పోవడంతో కల్యాణ మండపానికి కేటాయించిన స్థలంలో పిచ్చిమొక్కలు పెరిగాయన్నారు. అలాంటి పని పూర్తి చేయడానికి కృషి చేశారని ఆనంద్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. రానున్న ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేస్తామని సంఘ సభ్యులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కాపు సంఘ నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

జగనన్న మళ్లీ సీఎం కావాలంటూ పాదయాత్ర



అన్నవరానికి పాదయాత్రగా వెళ్తున్న కార్యకర్తలు బాబూరావు నూకరాజు, సాయి

మల్కాపురం: రాష్ట్రానికి మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని, పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలుపొందాలని ఆకాంక్షిస్తూ పారిశ్రామిక ప్రాంతానికి చెందిన ముగ్గురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు మల్కాపురం నుంచి అన్నవరం సత్యనారాయణస్వామి ఆలయం వరకు పాదయాత్ర చేపట్టారు. శుక్రవారం ఉదయం మల్కాపురం నుంచి కాలిబాటన భుజాన పార్టీ జెండాలు పెట్టుకుని జై జగన్ నినాదాలు చేస్తూ పాదయాత్రగా ముందుకు సాగారు. ఈ సందర్భంగా కార్యకర్తలు స్పందన బాబూరావు, నూకరాజు, సాయి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు మంచి జరగాలంటే జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. దుష్టశక్తులు అన్న గెలుపును అడ్డుకునేందుకు కుటిల యత్నాలు చేస్తున్నాయని, ఇవేవీ వైఎస్ జగన్ మీద పడకుండా ఆయన విజయానికి అవసరమైన దీవెనలు ప్రసాదించాలని అన్నవరం సత్యనారాయణ స్వామిని మొక్కుకున్నామని తెలిపారు. దీనిలో భాగంగా స్వామి వద్దకు పాదయాత్రగా వెళ్లి వేడుకుంటామన్నారు.

వలంటీర్ వ్యవస్థతో ప్రజల చెంతకే సేవలు



మాట్లాడుతున్న బెహరా భాస్కరరావు



సమావేశంలో పాల్గొన్న 91, 92 వార్డుల వలంటీర్లు, ఆర్‌పీలు, నాయకులు

గోపాలపట్నం: దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సచివాలయం-వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే మెరుగైన సేవలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తోందని జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడంలో వలంటీర్లు కీలక పాత్ర పోషించాలని కోరారు. 92వ వార్డు కుమారి కల్యాణ మండపంలో 91, 92 వార్డుల వలంటీర్లు, ఆర్‌పీలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సుపరిపాలన, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలవుతున్న తీరును ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి ఒక్కరూ మీ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఐదేళ్లలో వారికి ప్రభుత్వం అందజేసిన పథకాల గురించి తెలియజేయాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే మరింత మెరుగైన పాలన సాధ్యమవుతుందన్నారు. జగనన్న సంక్షేమ పాలనవైపే ప్రజలంతా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో 175 సీట్లు గెలుస్తామనే నమ్మకంతో ఉన్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. వలంటీర్లకు కూడా మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. 91, 92 వార్డుల్లో సేవా వజ్ర, సేవా మిత్ర వంటి అవార్డులు పొందిన వలంటీర్లకు బెహరా భాస్కరరావు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ కృష్ణ, పలు వార్డుల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు గుణిశెట్టి శ్రీనివాసరావు, నమ్మి వెంకట కృష్ణమూర్తి యాదవ్, వార్డు నాయకులు, వలంటీర్లు, ఆర్‌పీలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు పిలుపునిచ్చారు. స్థానిక కుమారి కల్యాణ మండపంలో 91, 92 వార్డు పరిధిలోని బూత్ లెవెల్ ఏజెంట్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం అంతా సైనికుల్లా పని చేయాలని సూచించారు. ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రావాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న పథకాల లబ్ధిని వివరించాలని చెప్పారు. కొంత మంది టీడీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ 91వ వార్డు అధ్యక్షుడు గుణిశెట్టి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జి గేదెల మురళీకృష్ణ, కన్వీనర్లు, గృహసారథులు, ఆర్‌పీలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్‌తో ఉపాధి అవకాశాలు అపారం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, అధ్యాపకులు

పెందుర్తి: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అభ్యసించడం వల్ల ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ అన్నారు. 2014 పాలిసెట్ పోస్టర్‌ను కళాశాల ప్రాంగణంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో స్కిల్‌హబ్ ద్వారా నిరుద్యోగ యువతకు తర్ఫీదు ఇచ్చి ఉపాధి అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. అనంతరం కళాశాల అధ్యాపక బృందం సమీపంలోని పాఠశాలలను సందర్శించి పాలిటెక్నిక్ చేయడం ద్వారా లభించే ఉపాధి అవకాశాలను వివరించారు.

బీజేపీ పాలనలో కార్మికులకు అన్యాయం



హెచ్‌పీసీఎల్ సీ గేటు వద్ద సమ్మె చేస్తున్న స్టీల్‌సిటీ యూనియన్ నాయకులు

మల్కాపురం: కార్మిక చట్టాలపై ప్రధాని నరేంద్ర మోదీ అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ అఖిలపక్ష ట్రేడ్ యూనియన్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెలో భాగంగా పారిశ్రామిక ప్రాంతంలోని హెచ్‌పీసీఎల్, షిప్‌యార్డ్, కోరమాండల్, రఫ్ గేటు వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అఖిలపక్షల ట్రేడ్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ మోదీ సర్కార్ కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తోందని, దీనివల్ల పలు పరిశ్రమల్లో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. హెచ్‌పీసీఎల్ సీ గేట్, రఫ్ గేట్, లేబర్ గేట్‌ల వద్ద జరిగిన కార్యక్రమాల్లో టీఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క లక్ష్మణరావు యాదవ్, సీఐటీయూ జిల్లా నాయకుడు ఎం.జగ్గునాయుడు, టీఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవల్లి నాగభూషణం, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు కె.సత్యంజనేయ తదితరులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ పాలనపై విరుచుకుపడ్డారు. హెచ్‌పీసీఎల్ సీ గేట్ వద్ద స్టీల్ సిటీ ఆల్ ఇండస్ట్రియల్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ లేబర్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు నమ్మి శంకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బొట్టా వెంకటప్పారావు(చిన్నయాదవ్) తదితరులు కార్మిక చట్టాలను కాలరాస్తున్న బీజేపీ సర్కార్‌పై విమర్శలు చేశారు.

జాబ్‌మేళాలో 47 మంది ఎంపిక



అభ్యర్థులకు సూచనలిస్తున్న అధికారి సుబ్బిరెడ్డి

కంచరపాలెం: స్థానిక జిల్లా ఉపాధి కార్యాలయంలోని నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించిందని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సిహెచ్.సుబ్బిరెడ్డి(క్లరికల్) తెలిపారు. సుమారు 07 ప్రైవేటు లిమిటెడ్ కంపెనీల్లో 555 ఉద్యోగ ఖాళీల భర్తీకి జరిగిన ఇంటర్వ్యూల్లో 380 మంది అభ్యర్థులు హాజరు కాగా.. 47 మంది ఎంపికై నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఎంపికై న వారికి సుబ్బిరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. నిరుద్యోగ యువతకు పలు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. నిరుద్యోగులు జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లు

తాటిచెట్లపాలెం: ప్రయాణికుల రద్దీని తగ్గించి వారికి సౌకర్యవంతమైన ప్రయాణం అందించేందుకు ఈస్ట్ కోస్ట్ రైల్వే పలు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డీసీఎం ఎ.కె. త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలిలా..

- టాటా–ఎర్నాకుళం(08189) స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19, 26 తేదీల్లో తెల్లవారు 5.15 గంటలకు టాటాలో బయల్దేరి అదే రోజు రాత్రి 8.43 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ నుంచి 8.45 గంటలకు బయల్దేరి మూడో రోజు మధ్య రాత్రి 1.55 గంటలకు ఎర్నాకుళం చేరుకుంటుంది.

  తిరుగు ప్రయాణంలో ఎర్నాకుళంలో ఈ నెల 22, 29 తేదీల్లో ఉదయం 7.15 గంటలకు బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 12.08 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ నుంచి 12.10 గంటలకు బయల్దేరి మూడో రోజు వేకువజాము 4.35 గంటలకు టాటా చేరుకుంటుంది.
- కన్యాకుమారి–డిబ్రూఘడ్(06103) స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 16, మార్చి 1, 15, 29 తేదీల్లో (శుక్రవారాలు) సాయంత్రం 5.25 గంటలకు కన్యాకుమారిలో బయల్దేరి మరుసటి రోజు రాత్రి 11.45 గంటలకు విశాఖ వచ్చి, ఇక్కడ నుంచి 12.05 గంటలకు బయల్దేరి సోమవారాల్లో రాత్రి 8.50 గంటలకు డిబ్రూఘడ్ చేరుకుంటుంది.

  తిరుగు ప్రయాణంలో డిబ్రూఘడ్- కన్యాకుమారి(06104) స్పెషల్ ఈ నెల 21, మార్చి 6, 20, ఏప్రిల్ 3 తేదీల్లో రాత్రి 7.55 గంటలకు డిబ్రూఘడ్‌లో బయల్దేరి మూడో రోజు మధ్యాహ్నం 3.30 గంటలకు విశాఖపట్నం వచ్చి, అక్కడ నుంచి 3.50 గంటలకు బయల్దేరి శనివారాల్లో రాత్రి 9.55 గంటలకు కన్యాకుమారి చేరుకుంటుంది.
- కన్యాకుమారి–డిబ్రూఘడ్(06105) స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 26, మార్చి 8, 22, ఏప్రిల్ 5 తేదీల్లో(శుక్రవారాలు) సాయంత్రం 5.25 గంటలకు కన్యాకుమారిలో బయల్దేరి మరుసటి రోజు రాత్రి 11.45 గంటలకు విశాఖపట్నం వచ్చి, ఇక్కడ నుంచి 12.05 గంటలకు బయల్దేరి సోమవారాల్లో రాత్రి 8.50 గంటలకు డిబ్రూఘడ్ చేరుకుంటుంది.

  తిరుగు ప్రయాణంలో డిబ్రూఘడ్- కన్యాకుమారి(06106) స్పెషల్ ఈ నెల 28, మార్చి 13, 27, ఏప్రిల్ 10 తేదీల్లో రాత్రి 7.55 గంటలకు డిబ్రూఘడ్‌లో బయల్దేరి మూడో రోజు మధ్యాహ్నం 3.30 గంటలకు విశాఖపట్నం వచ్చి, ఇక్కడ నుంచి 3.50 గంటలకు బయల్దేరి శనివారాల్లో రాత్రి 9.55 గంటలకు కన్యాకుమారి చేరుకుంటుంది.

పలు రైళ్ల రీషెడ్యూల్

ఆయా స్టేషన్ల నుంచి శుక్రవారం పలు రైళ్లు ఆలస్యంగా బయల్దేరుతున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. లింక్ రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నందున ఈ రైళ్లు రీషెడ్యూల్ చేసినట్లు పేర్కొన్నారు.

- శుక్రవారం ఉదయం 10 గంటలకు బయల్దేరవలసిన చెన్నై సెంట్రల్- భువనేశ్వర్(12829) సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 3 గంటలకు చెన్నై సెంట్రల్‌లో బయల్దేరింది.
- శుక్రవారం ఉదయం పురూలియాలో 10 గంటలకు బయల్దేరవలసిన పురూలియా–విల్లుపురం (22605) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ సాయంత్రం 4 గంటలకు బయల్దేరింది.
- శుక్రవారం ఉదయం 10.15 గంటలకు బెంగళూరులో బయేల్దరవలసిన బెంగళూరు–అగర్తలా(12503) ఎక్స్‌ప్రెస్ సాయంత్రం 4 గంటలకు బయల్దేరింది.

యూజీడీ సమస్య పరిష్కారానికి చర్యలు



ఎన్టీఆర్ కాలనీలో యూజీడీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లక్ష్మణరావు

సింథియా: జీవీఎంసీ 62వ వార్డు పరిధి ఎన్టీఆర్‌కాలనీలో కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు విస్తృతంగా పర్యటించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలపై స్థానిక ప్రజలు ఇచ్చిన వినతిపత్రం మేరకు శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి లక్ష్మణరావు క్షేత్ర స్థాయిలో సమస్యను పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఇప్పటికే కాలనీలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ సహాయ సహకారాలతో పలు అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. త్వరలోనే కాలనీలో నెలకొన్న యూజీడీ సమస్యను పరిష్కరిస్తామని, వార్డు పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో మంచినీటి విభాగం ఏఈ మనోహర్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రామరాజు, వార్డు అధ్యక్షులు భీశెట్టి గణేష్, నాయకులు పిలక రఘునాథరెడ్డి, కాలనీ పెద్దలు చిన్నారావు, అప్పలరాజు, ఇజ్రాయెల్ తదితరులు పాల్గొన్నారు.

తపోదీక్షలతో పాప పరిహారం

కంచరపాలెం: మానసిక ప్రశాంతత, పాప పరిహారానికి తపో దీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని జ్ఞానాపురం రక్షణగిరి పుణ్యక్షేత్రం, సెయింట్ పీటర్స్ ప్రధాన దేవాలయం రెవరెండ్ ఫాదర్ జొన్నాడ జాన్‌ప్రకాశ్ అన్నారు. జ్ఞానాపురం రక్షణగిరిలో శుక్రవారం పీపీసీ ఆధ్వర్యంలో 'తపస్సు కాల మొదటి శుక్రవారం సిలువ మార్గం'యాత్ర నిర్వహించారు. తపోదీక్షను స్వీకరించిన వారు అనేక జ్ఞాన వరాలు పొందుతారని, దయామయులుగా మారుతారని జాన్ ప్రకాష్ అన్నారు.

సొసైటీ కార్మికుల సమస్యలపై 'ఆడారి'కి వినతి



ఆడారి ఆనంద్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న హెచ్‌పీసీఎల్ సొసైటీ ప్రతినిధులు

మల్కాపురం: తమ సమస్యలను పరిష్కరించడంలో హెచ్‌పీసీఎల్ యాజమాన్యం నిర్లక్ష్యం చూపుతోందని, దీనివల్ల సొసైటీలో పనిచేస్తున్న కార్మికులు, వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని హెచ్‌పీసీఎల్ సీఎస్ ఎల్.టి.డి.(హెచ్‌పీసీఎల్ సొసైటీ) పాలక వర్గ ప్రతినిధులు అన్నారు. ఈ మేరకు శుక్రవారం వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌ను క్యాంప్ కార్యాలయంలో వారు కలిసి తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. 50 ఏళ్లకు పైగా సొసైటీ ద్వారా హెచ్‌పీసీఎల్‌కు సేవలు అందిస్తున్నామని, తామంతా ఆ సంస్థ కోసం భూములు ఇచ్చిన వారిమని వివరించారు. సంస్థ తమ సమస్యలను పట్టించుకోవడం లేదని, కార్మికులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీ కార్మికులతోపాటు మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు నూనెల వెంకటరమణ యాదవ్, నూనెల పైడిరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.